# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 31 మే, 2024,
పేజీలు 05


జూన్ 9న జరగనున్న గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు

## పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

**◆ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,మే 30, సూర్య మేజర్ న్యూస్ :**
జూన్ 9వ తేదీన జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్షల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక




సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, పరీక్ష నోడల్ అధికారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, విద్య, టి.ఎస్.ఆర్.టి.సి. విద్యుత్, వైద్య-ఆరోగ్య, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో గ్రూప్-1పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు.


తరువాయి...2లో

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)

## ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి ,మే 30, సూర్య మేజర్ న్యూస్**
కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రైస్ మిలర్లను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ మిల్లరు నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తిచేయాలి ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లుల వారీగా ధాన్యం నిల్వ సామర్థ్యం, నిర్ధేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వలు తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని మిలర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ ఓ భుజంగ్ రావు, డీఎస్ వో నందిత, తహసీల్దార్లు, అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.





## విత్తన షాపులలో రైతులకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు

**- పలు విత్తన షాపుల తనిఖీ**

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా.**

**ఆదిలాబాదు,29మే,సూర్య మేజర్ న్యూస్**
అదిలాబాద్ జిల్లాలోని పలు విత్తన షాపులను బుదవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలోని శ్రీనివాస ఫర్టిలైజర్,పంజాబ్ చౌక్‌లోని మయూరి, తాంసి బస్టాండ్ సమీపంలోని ఎం/ఎస్ నిఖిల్ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి రికార్డులు,డీలర్ల వద్ద స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.విత్తనాల పంపిణీని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.రైతులు ఎవరూ కూడా కంగారు పడొద్దని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, షామియానాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పత్తి విత్తనాలే కాకుండా ఇతర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.




## కార్మిక మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సింగరేణి సిఎండి బలరాం



**మందమర్రి టౌన్, మే 30, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి ఏరియా స్టోర్స్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కాసీపేట 2 గని జనరల్ మజ్దూర్ కర్రే రాజు కుటుంబాన్ని గురువారం సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, ఏరియా జనరల్ మేనేజర్ ఏమనోహర్‌లతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామంలో కర్రె రాజు ఇంటికి స్వయంగా వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిఎండి బలరాం నాయక్ మాట్లాడుతూ కర్రే రాజు కుటుంబానికి రావలసిన అన్ని టెర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో వచ్చేలాగా చూడాలని అధికారులకు సూచించామని, అదేవిధంగా అతని భార్యకు త్వరలోనే ఉద్యోగం పొందే విధంగా చూస్తామని సిఎండి హామీ ఇచ్చారు.వారితో బాటు సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు పాటించని

## ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్,మే 30, సూర్య మేజర్ న్యూస్**
నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 నిబంధనల పై ఆయన జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం వైద్య శాఖ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ధనరాజు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. మురళీధర్, డిప్యూటీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 పరీక్షల
# నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9వ తేదీన జరగనున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 3 కిలోమీటర్ల మేర 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు జూన్ 9వ తేదీన ఉదయం 10 గం?ల లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, అభ్యర్థులు ఒక్క రోజు ముందుగా పరీక్షా కేంద్రాలను నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని తెలిపారు. మంచిర్యాల, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలలో పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్ష సంబంధిత సామాగ్రిని 6 రూట్లలో 6 వాహనాల ద్వారా పోలీసు శాఖ బందోబస్తు మధ్య రూట్ అధికారుల సమన్వయంతో పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో పోలీసు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవసరమైన శిక్షణ అందించాలని, 1 బయోమెట్రిక్ ఇజ్విలేటర్ ద్వారా 160 మంది అభ్యర్థుల వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో అధికారులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, ఆర్.టి.సి. డిపో మేనేజర్, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్లతో జాగ్రత్త: ఎస్పీ



**నిర్మల్ ,మే 30, సూర్య మేజర్ న్యూస్**

కంపెనీలు, సంస్థల పేరిట ఎలాంటి లింకులు,సందేశాలు వచ్చినా నమ్మవద్దని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. సైబర్ మోసగాళ్లు కొత్త విధానాల్లో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వీలైనంత త్వరగా 1930 నంబరికి ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ అందుబాటులో ఉంటారని వెల్లడించారు.

## పత్తి విత్తనాల కోసం
# రైతన్నల రాస్తారోకో భారీగా ట్రాఫిక్ జామ్

**ఆదిలాబాద్ టౌన్,30 మే,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గత మూడు రోజుల నుండి రైతులు పత్తి విత్తనాల కోసం ఆందోళన చేస్తున్నారు. మార్కెట్లో రాశి 659 పత్తి విత్తనాల కొరత కారణంగా ప్రతిరోజు దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పంజాబ్ చౌరస్తాలోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుండి వాహనంలో విత్తనాలను ఇచ్చోడకు తరలిస్తున్న క్రమంలో రైతులు వాటిని పట్టుకొని అడ్డుకున్నారు. రోజంత లైన్లో నిలబడితే రెండు బ్యాగులు కూడా దొరకడం లేదని ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు .పంజాబ్ చౌరస్తా రహదారిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది .అక్కడికి చేరుకున్న జిల్లా డిఎస్పి జీవన్ రెడ్డి వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. విత్తనాల తరలింపు పై విచారణ జరుపుతున్నామని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డిఎస్పి జీవన్ రెడ్డి అన్నారు. నిజంగానే బ్లాక్ మార్కెట్కు విత్తనాలు తరలిస్తే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

## కబ్జాదారుల కబంధ హస్తాల నుండి
# ప్రభుత్వ భూములను కాపాడండి

### - నిజమైన పేదవాడికి ఇవ్వండి
### - ఎంసిపిఐ(యు)జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్

**బెల్లంపల్లి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు గల లక్షల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సిమెంట్ పలకలతో ప్రహరీ గోడ నిర్మించిన వారిపై తగుచర్య తీసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీఓ కు ఎంసిపిఐ(యు) జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తూ వెంచర్లను పెడుతూ లక్షలాది రూపాయలకు బేరసారాలు చేస్తున్న, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన, పత్రికల్లో నిరంతరం వార్త కథనాలు వస్తున్న చోద్యం చూస్తూ కమిటి వేస్తున్నామని, వేసామని చెప్పడమే తప్ప ఆ కమిటి పనితీరు ఎక్కడ కనిపించట్లేదని, పేదవాడు తను తాత ముత్తాతల నుండి నివసించే గుడిసె శిథిలావస్థలో ఉంటే తన గుడిసె తీసేసి కొత్త గుడిసె నిర్మించుకుంటుంటే దానికి వ్యతిరేకిస్తూ బుల్డోజర్లతో కులకొడుతున్నారని,కబ్జా దారుల తమ తాత జాగీర్లాగా కబ్జా చేస్తే చూస్తూ వుంటున్నారని బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు గల లక్షల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి వందలాది ట్రాక్టర్లతో మట్టినింపుతున్నారని గత 2నెలల క్రితమే బెల్లంపల్లి తాసీల్దార్ ద్రుష్టికి తీసుకెళ్లామని అయిన ఇప్పటి వరకు స్పందించలేదని వెంటనే కబ్జాదారులపై, తాసీల్దార్ పైచర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకమిటి తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



## ప్రజా సేవకుడు
# ఎనగందుల సతీష్ జన్మదిన వేడుకలు

### - ఫర్ ద పీపుల్స్ ఆర్గనైజేషన్ సభ్యులు పేదలకు ఆహారం పంపిణీ

**మందమర్రి, మే 30, సూర్య మేజర్ న్యూస్.**



ప్రజా సేవే పరమావధిగా భావించి పనిచేస్తున్న సామాజిక సేవకుడు చిర్రకుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎనగందుల సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలను ఆయన మిత్రులు, అనుచరులు గురువారం ఘనంగా నిర్వహించారు. మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎనగందుల సత్యనారాయణ జన్మదినం



సందర్భంగా మండలంలోని పలు ప్రాంతాలలో, పట్టణంలోని చెంచు కాలనీలో ఫర్ ద పీపుల్స్ ఆర్గనైజేషన్ సభ్యులు నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు, జిల్లాలోని నస్పూర్ సిసిసి లోని రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సేవకుడు, సామాజికవేత్త ఎనగందుల సత్యనారాయణ గత కొన్ని సంవత్సరాలుగా ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారికి ఏదో ఒక రకంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రజల మన్ననలు పొందారని, వారు చేసిన సేవలను కొనియాడారు. పేదల పెన్నిదికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే రోజుల్లో సత్యనారాయణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, అతని సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బచ్చలి ప్రవీణ్ కుమార్, ఆకుల అంజి, జనార్ధన్, మనోజ్, శివ, ఆది, కుర్రె శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎం ఎఫ్ టి .నిధులతో. మంజూరైన సిసి రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్. చింత సువర్ణ

**లక్షెట్టిపేట,30మే,సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు. సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ పేర్కొన్నారు. గురువారం 14వ వార్డు కౌన్సిలర్ సువర్ణ డీ ఎం ఎఫ్ టీ నిధులతో మంజూరైనా సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయన మాట్లాడుతూ డీఎంఎఫ్టీ నిధుల ద్వారా ప్రజల సౌకర్యార్థం 14వ వార్డ్ లోని కాలనీ వాసులకు సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి రుణపడి ఉంటామన్నారు. అనంతరం కౌన్సిలర్ సువర్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని, మన ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేసారన్నారు. ప్రతి సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయిస్థామన్నారు. డ్రైనేజీ సీసీ రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాల సహకరించిన మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తురి రవీందర్, రావుల రాజమౌళి, బిరుదుల దర్మయ్య, కాలనీ వాసులు వంగల మధుసూదన్, ఉత్తురి వేణు, గంప రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి ,మే 30, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, ఏకరూప దుస్తుల తయారీ వంటి అంశాల పై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మూడు విడతల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు పిల్లల ప్రవేశాల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమ ప్రారంభంన అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి కరపత్రాలు, ఫ్లెక్సీలు, పోస్టర్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే కలిగే లాభాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో ఎంఈఓలు, ఎంపీడీవోలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, స్వయం సహాయక బృందాల సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య, ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి తెలియజేసి వారిని ప్రభుత్వ బడుల్లో చేరేందుకు ప్రోత్సహించాలన్నారు. బడి ఈడు పిల్లలు, బాల కార్మికులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు నోట్ బుక్స్, పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని, ఏకరూప దుస్తుల తయారీ తుది దశకు చేరుకుందని తెలిపారు. పాఠశాలలు పున ప్రారంభమయ్యే జూన్ 12వ తేదిని స్వాగత దినోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం గా ఘనంగా జరపాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేయాలనీ సూచించారు. బడుల్లో చేరిన పిల్లలకు పాఠశాలల్లోనే సామూహిక అక్షరాభ్యాసాలు జరపాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనుల గురించి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులన్నీ నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులన్నీ పారదర్శకంగా పూర్తి చేయాలని, పనులకు నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పంపిణీ చేసి ఏకరూప దుస్తులను నాణ్యవంతంగా తయారు చేయాలన్నారు. ఏకరూప దుస్తుల తయారీకి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన, పెండింగ్ లో ఉన్న ఏకరూప దుస్తుల వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. నిర్ణీత గడువులోగా దుస్తుల తయారీ పూర్తి చేయాలనీ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పురాతన ఇండ్లు, పాఠశాలల భవనాలు కూల్చివేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలనీ, భారీ వర్షాలు, వరదల వాలని ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే శానిటేషన్, డ్రై డే కార్యక్రమాలు నిరంతరం జరగాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహనా కల్పించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో గోవింద్, జిల్లా పంచాయితీరాజ్ అధికారి శ్రీనివాస్, ఎంఈవోలు, ఎంఎంవో లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్, మండల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - గత 54 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం

**మందమర్రి టౌన్, మే 30, సూర్య మేజర్ న్యూస్.**

సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గని పై ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్ యూనియన్ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేస్తూ, కార్మిక సంఘాలను ఐక్యం చేసుకుంటూ, కార్మిక సమస్యలపై యాజమాన్యంపై ఐక్య



పోరాటాలతో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గత 54 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ సిఐటియు ముందుకు పోతుందని తెలిపారు. కార్మిక సంఘాల మధ్య ఉన్న వైరుధ్యాలను తొలగించి, ఏకతాటిపై తీసుకురావడానికి సిఐటియు కృషి చేస్తుందని, కార్మిక సంఘాలు కార్మికుల శ్రేయస్సుకై పాటుపడకుండా, ప్రభుత్వాలకు మద్దతుగా, తమ స్వార్థరాజకీయాల కొరకు పనిచేయడం సరికాదని, అలా చేసే కార్మిక సంఘాల తీరు వల్ల కార్మికులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కార్మిక సంఘాల నాయకులు కొందరు పూర్తి స్థాయిలో నిస్వార్థంగా కష్టించి వారి విధులను వారు సక్రమంగా నిర్వర్తించకుండా, హాజరు పడి పైపైన తిరుగడం మానుకొని, కార్మికులతో మమేకమై పని చేసుకుంటూ, కార్మికుల బాధలను, సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు యజమాన్యంపై ఒత్తిడి చేసి, సమస్యలను పరిష్కరించాలని హితవు పలికారు. కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా ఉండటం వల్ల గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి కమిటీలలో ఉన్న భాగస్వామ్యం ఉన్న కార్మిక సంఘాల నాయకులు బాధ్యతగా వ్యవహరిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జోరుక వెంకటేష్, దొండ నవీన్, ఆదర్శ్, శ్రీనివాస్, శివకుమార్, చైతన్య రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి 'కార్మికుడి మరణానికి

## అధికారుల నిర్లక్ష్యమే కారణం'

### -టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి, టీ మణి రామ్ సింగ్

**బెల్లంపల్లి టౌన్ , మే30 సూర్య మేజర్ న్యూస్**

గోదావరిఖని -ఆర్ జి,11గనిలో జరిగిన ప్రమాదంలో కార్మికుడి మరణానికి సింగరేణి అధికారుల నిర్లక్ష్యమే కారణమని టి ఎన్ టి యు సి,నాయకులు ఆరోపించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మణిరాం సింగ్ మాట్లాడుతూ. గని ప్రమాదంలో కార్మికుడి మరణం పై డీ జీఎం అధికారులతో న్యాయ విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబంలో ఒకరికి



ఉద్యోగం ఇచ్చి రూ. 2కోట్ల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. లేనిపక్షంలో టిఎన్టియుసి తరపున కొత్తగూడెం ముందు పెద్ద ఎత్తున ఆంధ్ర కార్యక్రమాలు చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దుకాణదారులు ప్లాస్టిక్ వాడితే చట్ట ప్రకారం చర్యలు

### - మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్



**లక్షెటిపేట,30మే,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని దుఖానా దారులు ప్లాస్టిక్ వాడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఓ టీ స్టాల్ ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్లాస్టిక్ గ్లాస్ లో టీ పోయడం ద్వారా అనారోగ్యం పాలవుతారని, మీ చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. చెత్తను రోడ్డుపై వేయ్యొద్దని, చెత్త బండిలో వేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. మున్సిపాలిటీకి రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చేలా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింత అశోక్, రమణ, మల్లేష్, ప్రమోద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాలో గ్రూప్-1 పరీక్షను

## అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ,మే 30, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో గ్రూప్-1 పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై నోడల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, సంబంధిత అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు పటిష్ట ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణలో చీఫ్ సూపరిండెంట్లు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను ఉదయం 9 గంటల 10 గంటల వరకు అనుమతిస్తారని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల ద్వారా బయోమెట్రిక్ సంతకాన్ని తీసుకుంటామన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి అభ్యర్థులతో పాటు సిబ్బందికి మొబైల్ ఫోన్స్, చేతి గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు బూట్లు వంటి వాటికి అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. అభ్యర్థులు, సిబ్బంది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, త్రాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. ప్రతికేంద్రంలో సీసీ కెమెరాల నిఘా లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష పత్రాలు ఇతర సామాగ్రిని తరలించే క్రమంలో రూట్ ఆఫీసర్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పోలీసు శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయా ఘటనలు జరుగకుండా గ్రూప్ -1 పరీక్షలను నిర్వహించేలా పోలీస్ శాఖ అన్నీ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డి.ఎస్.పి గంగారెడ్డి, ఆర్డిఓ రత్నకళ్యాణి, డి ఎం హెచ్ ఓ ధనరాజ్, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త గంగారెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 31 మే 2024

# అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మే30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను



ఆధునీకరించేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా సమాఖ్య సభ్యులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలల మరమ్మత్తులు, బాలికల మూత్రశాలల నిర్మాణాలు, చిన్న మరమ్మత్తులతో పాటు పెయింటింగ్ పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వివరాలతో నివేదిక అందించాలని, నోడల్ అధికారులు, మండల విద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిని ప్రతి రోజు పర్యవేక్షించాలని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఎ.పి.ఎం.లు ప్రతి రోజు తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి అవసరమైన పనులను చేయించుకోవాలని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య సభ్యులు పాఠశాలల అభివృద్ధి, మరమ్మత్తు పనుల పురోగతి ఫొటోలను తీసుకొని భద్రపరచాలని తెలిపారు. పూర్తి అయిన పనులకు సంబంధించి వివరాలు సమర్పించి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి, మరమ్మత్తు పనులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మార్పులను చేయించాలని, ఏజెన్సీలు అవసరమైన మేరకు మ్యాన్పవర్ అందుబాటులో ఉంచాలని, సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. పనుల పురోగతికి సంబంధించి అందించిన నమూనాలో ప్రతి రోజు వివరాలు నమోదు చేయాలని, మిగిలిన పనులు పూర్తి కావడానికి పట్టే సమయం వివరాలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలది ఓర్వలేని తనం

### ...అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాదు టౌన్,30మే,సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు రైతుల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇసుక దందాలు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్,శంకర్ జోగు రామన్న తనయుల హస్తం ఉందని ఆరోపించారు. ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్,బిజెపి పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని,రైతుల్ని రెచ్చగొట్టి తమ ప్రభుత్వాన్ని బాద్నం చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. పత్తి రైతులు ఒకే రకమైన రాసి విత్తనాలను కోరుకోవడం తోనే విత్తనాల దుకాణాల వద్ద రద్దీ ఎక్కువైందని అన్నారు. పత్తి రైతుల విత్తన విషయంలో అనవసర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో

# ఇంజక్షన్ వికటించి మహిళ మృతి

### - బాద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు



**బెల్లంపల్లి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఇంజక్షన్ వికటించి పట్టణంలోని రడగంబాల బస్తికి చెందిన మంతెన భాగ్యలక్ష్మి( 40) అనే మహిళ మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. మృతురాలి భర్త మంతెన లక్ష్మణ్ వారి కుటుంబీకులు మాట్లాడుతూ భాగ్యలక్ష్మి మరణానికి ఇంజక్షన్ వికటించడమే కారణమనీ అన్నారు. అందుకు కారణమైన వైద్యుడు, వైద్య సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రిలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళ కుటుంబీకులు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10: 50 గంటలకు వాంతులు విరోచనాలు కావడంతో భాగ్యలక్ష్మిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో ఉన్న వైద్యుడు, సిబ్బంది చికిత్స అందించారని తెలిపారు. రెండవ డోస్ ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత వెంటనే ఇంజక్షన్ వికటించి భాగ్యలక్ష్మి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కాని కావాలని భాగ్యలక్ష్మి ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారని అప్పటికే భాగ్యలక్ష్మి మృతి చెందిన విషయాన్ని గమనించి మార్గమధ్యలోనే బెల్లంపల్లి ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లు వారు తెలిపారు. అందుకు కారణమైన వైద్యునిపై వైద్య సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్రా ఎస్సీ కమిషన్ మెంబర్ రేణుకుంట్ల ప్రవీణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు లు అక్కడికి చేరుకొని విషయం తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఆసుపత్రి సూపరిండెంట్ జీడి రవి కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలోద్దీన్ ,టూ టౌన్ ఎస్సై డి రమేష్ లు అక్కడికి చేరుకున్నారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యం లక్ష్మీ మృతదేహానికి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించవద్దని వారు డిమాండ్ చేశారు. కొంతసేపటి తర్వాత ఫిర్యాదు అనంతరం దేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి సూపరిండెంట్ తో జరిగిన చర్చల అనంతరం మృతురాలి భర్త లక్ష్మణ్ ఎస్సై రమేష్ కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్జలోద్దీన్ తెలిపారు.

## సమాజ సేవకునికి పూర్వ విద్యార్థి ఘనంగా సన్మానం

**కుబీర్,మే 30,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల సమాజ సేవ చేస్తూ గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన సమాజసేవకుడు,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరిని పూర్వ విద్యార్థి ఆర్.కె కన్స్ట్రక్షన్స్ ప్లానర్స్ అండ్ బిల్డర్స్ మాడబోయి రజినీకాంత్,నరేష్ నందిపేట్ నుండి కుబీర్ గ్రామానికి వచ్చి తన గురువుకు శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



## సింగరేణి అధికారిపై విచారణ జర్పించాలనీ వినతి

**శ్రీరాంపూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

సి ఎస్ పి /సి హెచ్ పి కార్మికుల పట్ల గత 3 సంవత్సరములుగా సి హెచ్ పి డి వై జి ఏం కార్మికుల పట్ల చూపుతున్న వివక్ష అతని ప్రవర్తన పై సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం విచారణ చేపించాలని శ్రీరాంపూర్ ఐఎన్టియుసి నాయకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆర్కె -5 సి ఎస్ పి /సి హెచ్ పి శ్రీరాంపూర్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న డి వై జి ఏం . వైఖరి వల్ల కార్మికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని,మహిళా కార్మికులను తనకు అనుకూలంగా లేని వారిని షిఫ్టులలో వేయడం ఆఫీసుల నుండి గ్రీసు వర్కు, హెల్పర్లుగా వాడడం కనీసం ఆఫీసు వాష్ రూమ్స్ కూడా వాడొద్దు అని చెప్పించడం దళిత మహిళపై వివక్ష చూపించడం.సాప్లింగ్ మజ్దూరులను షిఫ్టులు మార్చి మానసిక ఆనందం పొందడం, కార్మికులను జనరల్ షిఫ్టు నుండి షిఫ్టులకు మార్చడం కార్మికులపై కనీస సానుభూతి లేక పోవడం. డ్రైవర్లను అనేక ఇబ్బందులకు గురిచేస్తు వారి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ను, కాన్ఫర్మేషన్స్‌ను ఆపి వారిని మానసిక హింసకు గురి చేయడం,కార్మికులకు సరైన రూమ్స్,వసతులు సరైన స్కూటర్ పార్కింగ్లు డిస్ట్రిబూషన్ షెడ్స్ వాటర్ సౌకర్యం కల్పించక పోవడం, డి వై జిమ్ నచ్చని వారిని క్రింద స్థాయి సూపర్వైజర్స్, ఇంజనీర్లను బెదిరించి వారి ద్వారా కంప్లైంట్ వ్రాయించుకొని చార్జ్ షీట్ లు ఇవ్వడం లాంటి పనులు చేస్తూ సైకోలుగా ప్రవర్తిస్తున్న ఇతని ఆగడాలను 3 సం.లుగా కార్మికులు భరిస్తున్నారని ఆరోపించారు. అతని ప్రవర్తన మార్చుకోవాలని ఐ ఎన్ టి యు సి తో సహా అన్ని సంఘాలు అనేక సార్లు ఏరియా జీఎం.కి ఫిర్యాదులు చేసి చెప్పించినా ఇతని ప్రవర్తన మారడం లేదు. అంతేకాక ఇతని పై సి హెచ్‌పిలో నిర్మాణంలో అనేక అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని,త్వరలో ఆఫీసు ముట్టడి, బైటాయింపు కార్యక్రమాలను కార్మికుల సమక్షంలో చేస్తామని,ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సింగరేణి సి.&యం.డి. బలరాంనాయక్, శాసన సభ్యులు ప్రేంసాగర్ రావు, మినిమమ్ వేజెస్ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తూ అధికారిపై చర్యలు తీసుకోవల్సిందిగా సి హెచ్ పి కార్మికుల తరపున కోరుతున్నామని సిహెచ్ పి కార్మికులకు ఐఎన్‌టియుసి అండగా ఉంటుందని తెలియజేస్తున్నామనీ ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు తెలిపారు.

## సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు

**కుబీర్,మే 30,సూర్య మేజర్ న్యూస్**

స్పందనకు వందనం

కుబీర్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న మూత్ర శాలలను తెరిపించాలని గతంలో సూర్య దినపత్రికలో ప్రచురించడం జరిగింది.గురువారం భైంసా డిపో మేనేజర్ ఆదేశానుసారం భైంసా ఆర్టీసీ డిపో అధికారులు కుబీర్ మండల కేంద్రంలోని బస్టాండ్‌ను సందర్శించి మూత్రశాలలను బాగు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ బస్టాండ్ లో మూత్రశాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ డిపోమేనేజర్‌కుకృతజ్ఞతలుతెలియజేశారు.ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సూర్య

ప్రయాణ ప్రాంగణములో మహిళలకు తప్పని తిప్పలు



## సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలి

### ...సంజన లైఫ్ లైన్ ఆస్పత్రి యజమాని శ్రీనివాస్




**ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి,మే 30, సూర్య మేజర్ న్యూస్:** గత కొన్ని రోజుల నుండి సంజనా లైఫ్ లైన్ ఆస్పత్రి విషయంలో జరుగుతున్న సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని సంజనా లైఫ్ లైన్ ఆస్పత్రి నిర్వాహకులు గిద్ద మారి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో నేను నడుపుతున్నటువంటి సంజన లైఫ్ లైన్ హాస్పిటల్ ఐదు సంవత్సరముల బిల్డింగ్ అద్దె కాల పరిమితి అయిపోతున్నందున కాగజ్నగర్ ఓల్డ్ చెక్ పోస్ట్ ఎదురుగా ఉన్నటువంటి మార్తా నర్సయ్య నిర్మాణంలో ఉన్నటువంటి బిల్డింగ్ ని ఐదు సంవత్సరాలు అద్దెకు తీసుకోవడం జరిగింది.నేను పాండిచ్చేరిలో ఉద్యోగరీత్యా ఉండడం వల్ల నా అకౌంట్ నుండి మార్త నరసయ్యకు రూ. 5,00,000 చెల్లించి నా భార్య పేరు మీద 20-12-2022 ఒప్పంద పత్రం రాయించడం జరిగింది. గత కొంత కాలంగా నా హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్‌గా డా. కొలుగూరి నవ్యశ్రీ పని చేస్తుంది. ఎలాగో కొత్త బిల్డింగ్‌లోకి వెళ్తున్నాం కదా సార్ మనం కొత్తగా స్టార్ట్ చేద్దామని చెప్పి తన సర్టిఫికెట్లను రిజిస్ట్రేషన్లకు వాడుకోమని డా. నవ్యశ్రీ చెప్పడం వల్ల ఆమె మాటలు నమ్మి సంజన లైఫ్ లైన్ హాస్పిటల్‌ని శ్రీసైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌గా పేరుగా మార్చి నేను నాన్ మెడికో కావడం వల్ల తన పేరు మీద హాస్పటల్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది.మిగతా అన్ని పర్మిషన్లు కూడా నేనే డబ్బులు పంపించడం జరిగింది. అన్ని పర్మిషన్లు వచ్చిన తర్వాత నాకు తెలియకుండా ఐదు నెలల తర్వాత అనగా 1-05-2023 డాక్టర్ నవ్య శ్రీ నేను లేనటువంటి సమయంలో బిల్డింగు ఓనరు మార్త నరసయ్య దగ్గరికి వెళ్లి రెండవ డాక్యుమెంటు ఆమె పేరు మీద రాయించుకుని నాకు తెలియకుండా శ్రీ సైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ని నా దగ్గర అటెండర్‌గా పని చేసిన రాహుల్(రహీమ్),డాక్టర్ నవ్య శ్రీ ,నరసయ్యలు కలిసి ఇనాగరేషన్ చేయడం జరిగింది.ఈ విషయం గురించి తెలుసుకొని నేను వచ్చి అడిగి వాళ్ళపై క్రిమినల్ కేసు వేయడం జరిగింది. ఈ విషయంపై కలెక్టర్‌కి ,డిస్ట్రిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కొమరం భీమ్‌కి కూడా కంప్లైంట్ చేయడం జరిగింది.ఆ కంప్లైంట్‌లో భాగంగా 25 - 05 - 2024 ఎంక్వయిరీ కోసం 24 - 05 - 24న పెద్ద డీసీఎం వ్యాన్‌లో హాస్పిటల్‌కు సంబంధించినటువంటి ఫర్నిచర్ ,ఎక్విప్మెంట్స్ లోడ్ చేసి ఉండడం చూసి అనుమానం వచ్చి కారు దిగి వీడియో తీస్తుండగా డాక్టర్ నవ్య శ్రీ , రాహుల్ ఇద్దరు కలిసి ఇదే అదునుగా తీసుకొని నన్ను దుర్భాషలాడుతూ చితకబాది గొంతు మెడ పిసుకుతూ తలపై బలంగా కొడుతూ చంపే ప్రయత్నం చేశారు. వెంటనే వాళ్ల నుండి నేను తప్పించుకొని పారిపోయి పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడం దీనికి సంబంధించినటువంటి వీడియో పుట్టేసి శ్రీ సైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీసీ కెమెరాలు రికార్డు అయినాయి.నేను సంపాదించిన మొత్తం ఆసుపత్రి కే ధారపోసాను. నాకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.నన్ను,నా కుటుంబాన్ని బెదిరిస్తున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ, పోలీసు అధికారులు ఇట్టి విషయంలో నాకు తగు న్యాయం చేయగలరని కోరుతున్నానని పేర్కొన్నారు.

## సబ్సిడీ పై జిలుగ విత్తనాలు పంపిణీ

**కాసిపేట,మే 30,సూర్య మేజర్ న్యూస్**

సబ్సిడీ పై జిలుగ విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. కాసిపేట మండలంలోని ధర్మారావు పేట పిఏసిఎస్ లో వ్యవసాయ అధికారి దేవునిపల్లి వందన రైతులకు సబ్సిడీ మీద జిలుగ విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 కిలోల జిలుగ విత్తనాల సంచి ధర రూ.2790 ఉండగా సబ్సిడీ పై రూ.1116 కే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఈఓ రమ్య,పిఏసిఎస్ సిఈఓ రాజశేఖర్,రైతులు పాల్గొన్నారు.

## పిల్లలందరు బడిబాట పట్టేలా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మే 30, సూర్య మేజర్ న్యూస్ :**



5సం.ల వయస్సు పైబడిన పిల్లలందరు బడిబాట పట్టేలా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,జిల్లా సమాఖ్య సభ్యులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా పాఠశాలల ఆధునీకరణ చర్యలు చేపట్టిందని, ఈ క్రమంలో వయస్సు అర్హత గల పిల్లలందరు పాఠశాలలకు వచ్చే అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పాఠశాల వయస్సు గల పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో వివరాలు నమోదు చేసి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించి పిల్లలు పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల నుండి ప్రాథమికోన్నత పాఠశాలలకు, అక్కడి నుండి ఉన్నత పాఠశాలలకు, పైతరగతులు వెళ్ళే విద్యార్థినీ, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల నుండి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మత్తులు, స్వయం సహాయక సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు,బూట్లు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై విస్తృత ప్రచారం నిర్వహించి,విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పిల్లలు పాఠశాలలకు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామ సమాఖ్యల ద్వారా బడి బయట పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.మండల, గ్రామ స్థాయిలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని తీసుకోవలసిన చర్యలపై తీర్మానాలు చేసి ఆ ప్రకారంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులపై శ్రద్ధ వహించాలని, విద్యార్థులు తరగతులకు గైర్హాజరు కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిరుపేద కుటుంబాలపై ఫీజుల భారం తగ్గిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చేపడుతున్న చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, భద్రత షీటీం కర్తవ్యం

**నస్పూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

మహిళల రక్షణ, భద్రత షీటీం కర్తవ్యమని షీ టీం సభ్యులు పేర్కొన్నారు. గురువారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంకటేశ్వర స్వామి గుడి ఆవరణలోని శ్రీనిధి నృత్యాలయం లో విద్యార్థునులకు షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడమే షి టీం కర్తవ్యం అన్నారు. మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, పిల్లలకు సైబర్ నేరాల గురించి చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిలు ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ జి.సతీష్, ఐ.శ్రావన్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, డాన్స్ టీచర్ వసుధ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర రక్త గాయాలు

### - ఆసుపత్రికి తరలింపు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్. :**



ఖానాపూర్ మండలంలోని బాదన్ కుర్తి గ్రామానికి చెందిన సువ్వల రణధీర్ ( 24 సంవత్సరాలు) అను నతను పెట్రోల్ బంక్ నందు పెట్రోల్ పోసుకొని రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు డీ కొట్టడంతో రణధీర్ కు తలపై మరియు ఇతర చోట్ల బలమైన గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. వెంటనే చికిత్స కోసం నిర్మల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినరాని, రణధీర్ యొక్క అన్న సువ్వల రణవీర్ ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై జి. లింబాద్రి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదకరంగా కరెంట్ తీగలు

### ..పట్టించుకోని అధికారులు



**కడెం,మే 30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ అని తెలిసిన పట్టించుకొని విద్యుత్ శాఖాధికారుల కారణంగా ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితి మండలంలో ఏర్పడింది. ప్రధానంగా వర్షాకాలం ఆరంభం కావటంతో కరెంట్ తీగల నుండి చెట్లకు విద్యుత్ సరఫరా సులభంగా పాకుతుంది. కడెం మండలంలోని ధర్మాజీపేట్ కొత్తకాలని మీదుగా ఊరిలోని ట్రాన్స్ఫర్ కు వచ్చే 11కెవి వైర్ల విద్యుత్ తీగలు చెట్లకు ఆనుకుని ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అని స్థానికులు అంటున్నారు. విద్యుత్ వైర్ల బారిన మూగ జీవాలు, మనుషులు పడితే మరణించే అవకాశాలు అధికంగా ఉన్నాయి అని, ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే మండల విద్యుత్ ఏఈ, సంబంధిత విద్యుత్ అధికారులు శ్రద్ధ వహించి విద్యుత్ వైర్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఫర్ ది పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రోగులకు ఆహారం పంపిణీ.

**మంచిర్యాల టౌన్, మే 30, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫర్ ది పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ఫర్ ది పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ గోరక్ష స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ నటేశ్వర్ మాట్లాడుతూ ఫర్ దా పీపుల్ ఆర్గనైజేషన్ నుండి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో అనాధలు అభాగ్యులకు ఆపన్నస్తం అందించి వారికి భరోసా కల్పించే విధంగా కార్యక్రమాలు తీసుకొని ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

